# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం
1 మార్చి 2026


## పోచంపాడు గురుకులంలో
# విద్యార్థినిలకు లైంగిక వేధింపులు

**బాత్రూంకు వెళ్లే బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఎలక్ట్రీషియన్...ఆందోళన చెందుతున్న బాధిత విద్యార్థినిలు...**

**చనిపోతామంటూ తల్లిదండ్రులకు లేఖలు.. నిందితుడు పై చర్యలు చేపట్టని ఉపాధ్యాయులు**

**ఆర్మూర్, ఫిబ్రవరి 28 (నినాదం):**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండల లోని పోచంపాడు లో గల బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థి నిలపట్ల జరుగుతున్న దారుణ విషయం వెలుగు చూసింది. గతంలో ఇదే గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినిలు మృతి చెందిన విషయం, అధికారులకు, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, సంబంధిత వివిధ శాఖల అధికారులకు తెలిసిన విషయమే. ఇదే పాఠశాలలో ఇద్దరు అమ్మాయిలు మృతిచెందడం పట్ల భయాందోళనకు గురిచేసింది. తాజాగా ఆ సంఘటనలు మరవక ముందే మళ్లీ ఓ బాలిక తాను చనిపోతాలంటూ తల్లిదండ్రులకు లేఖ రాసింది. దీంతో విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఎలక్ట్రీషియన్ బాగోతం వెలుగులోకి వచ్చింది. అదే పాఠశాలలో ఎలక్ట్రిషన్ గా పనిచేసే ఓ వ్యక్తి బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా, హాస్టల్లో వారు బాత్రూం వెళ్లిన సమయంలో లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు శనివారం రోజున వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తన తల్లిదండ్రులకు ఆలస్యంగా తెలియజేసిన ఓ బాధితురాలు.. ప్రతినిత్యం నరకయాతన అనుభవిస్తున్నట్లు తెలుస్తోంది. జరిగిన విషయాన్ని బాధితురాలి తల్లిదండ్రులు, ఈ విషయమై తరగతి టీచర్ కు తెలియజేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, మరింత ఎలక్ట్రిషన్ చెలరేగిపోయి పదేపదే లైంగిక వేధింపుల చర్యలు మళ్లీ పునరావృత్తమవుతున్నాయని, బాధితురాలిని బైందోల్లకు కూడా గురి చేస్తున్నట్లు తెలిసింది.



వివరాల్లోకెళితే...గత పది రోజుల క్రితం పదో తరగతి బాలిక స్నానానికి వెళ్లిన సమయంలో ఎలక్ట్రీషియన్ ఆమెను వెంబడించారు. లైట్లు ఆన్ ఆఫ్ చెక్ చేయాలని పేరుతో బాలికను పిలిచినట్లు తెలుస్తోంది. పిలిచి ఆమెపై రెండు చేతులు వేసి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన బాధిత విద్యార్థిని కొన్ని రోజుల తర్వాత, ఇంటికి వెళ్లిన సమయంలో తల్లిదండ్రులకు ఈ విషయం తెలియజేసింది. దీంతో వారు పాఠశాలకు తల్లిదండ్రులు విచ్చేసి జరిగిన విషయాన్ని టీచర్ కు తెలియజేశారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని, ఎవరికి చెప్పొద్దని సదర్ టీచర్ చెప్పినట్లు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ హాస్టల్లో ఉండలేనట్లు బాధితురాలు ఏడ్చిన, పదో తరగతి పరీక్షలు ఉన్నాయని కన్నవాళ్ళు సర్ది చెప్పారు. తర్వాత నిందితులు బాలికను భయాందోళనలకు గురి చేస్తున్నట్లు తెలిసింది. దీంతో అమ్మాయి తాను భవనం పైనుంచి దూకి చనిపోతానంటూ తమ తల్లిదండ్రులకు లేఖ రాయడంతో, హుటాహుటిన తల్లిదండ్రులు వారు హాస్టల్ కు చేరుకున్నారు. తల్లిదండ్రులు ఈ విషయం తెలియజేసి టీచర్లను సంప్రదించిన ప్పటికీ విషయం బయటకు చెప్పకండి.. సమస్యను పరిష్కరిస్తాం, అతన్ని మందలిస్తామంటూ చెప్పి దాటవేశారు. బాధితురాలి తండ్రి,స్థానిక సర్పంచ్, స్థానికులకు ఈ విషయం తెలియజేశారు. హాస్టల్లో ఎలక్ట్రిషన్ గా పనిచేసే నిందితుడి చర్యలకు విద్యార్థినులు ఆందోళనలకు గురవుతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే భయభ్రాంతులకు గురిచేస్తుండడంతో, విద్యార్థినిలు హాస్టల్లో ఉండేందుకు ససే మీరా అంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై టీచరులు కూడా వెంటనే స్పందించడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఏది ఏమైనా ఒక గురుకుల పాఠశాలలో గతంలో ఒక విద్యార్థిని మృతి చెందినప్పటికీ, ఒక ఎలక్ట్రిషన్ విద్యార్థినులను ఇంత బయందోళనకు గురిచేస్తున్నప్పటికీ, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నప్పటికీ, ఈ విషయాన్ని తల్లిదండ్రులు టీచర్లను దుస్థితి తీసుకువెళ్లిన సమస్యను పరిష్కరించకుండ, అతన్ని విధులనుండి తొలగించకుండా, అతనిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వెనుక మర్మమేమిటో అర్థం కావడం లేదని స్థానిక విద్యార్థులు తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ తలెత్తకుండా, ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోని టీచర్లపై చర్యలు చేపట్టి, నూతన టీచర్లను ఏర్పాటు చేసి, విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఎలక్ట్రిషన్ను శాశ్వతంగా తొలగించి, ఎక్కడ ఎలక్ట్రిషన్ విధులు నిర్వర్తించకుండా కఠిన చర్యలు చేపట్టి, విద్యార్థినిలకు విద్యతో పాటు, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకై నూతన టీచర్లను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానిక తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి విద్యార్థినిలు గురుకుల పాఠశాలలో నెలకొని హాస్టల్లో ఉండే విధంగా, విద్య అభ్యసించే విధంగా శాశ్వత పరిష్కారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని స్థానిక విద్యార్థినిల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు




## ఆర్మూర్ నారాయణ స్కూల్‌లో
# అకాడమిక్ ఫెయిర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం)**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్మూర్ లోని నారాయణ పాఠశాలలో అకాడమిక్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజనీ కుమారి మాట్లాడుతూ 6వ తరగతి విద్యార్థుల నుంచి 9వ తరగతి విద్యార్థులు వరకు వారు తయారు చేసిన అద్భుతమైన ఆవిష్కరణతో ఆకట్టుకున్నారు. ఇటువంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థులను సాంకేతిక సృజనాత్మక విషయాల్లో ప్రోత్సహించడంలో నారాయణ విద్యాసంస్థ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏజీఎం శివాజీ పటేల్, జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణారెడ్డిలు విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రాకేష్, డీన్. సంతోష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే

**అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ఖమ్మం, ఫిబ్రవరి- 28(నినాదం ):**



ఖమ్మం వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేయగా, ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాలకు చెందిన వారు 340 మంది ఉన్నారని, అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందినవారు 107 మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు.సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు చేపట్టినట్లు, పూర్తి అయిన తర్వాత అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. సర్వే కు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సామాజిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**ఆర్మూర్, ఫిబ్రవరి 28 ( నినాదం):**

రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సభ్యులను చేసుకోవాలని ధర్మోరా గ్రామ సర్పంచ్ మానస లక్ష్మణ్, ఉప సర్పంచ్ మిట్టపల్లి దేవేందర్, వసతి గృహ సంక్షేమ అధికారి సాయికుమార్, జిపిఓ,అన్వేష్, కార్యదర్శి అరుణ్ లు అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని ధర్మోరా గ్రామ పంచాయతీ కార్యాలయం హాలులో స్థానిక సర్పంచ్ మానస లక్ష్మణ్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ సాయన్న, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల మణులు,ఎస్సీ,ఎస్టీ, బీసీ, వర్గాల ప్రజలు, గ్రామ ప్రజలు, సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.



## వైకల్యం శరీరానికే కానీ
# మేధస్సుకు కాదు

**జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారిని డి. పద్మ అనిల్**

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం)**

వైకల్యం అనేది శరీరానికే కానీ మనిషి మేధస్సుకు కాదని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని డి.పద్మ అనిల్ తెలిపారు. ఎంతోమంది స్నేహ సొసైటీ దివ్యాంగ విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించడం మనిషి మేధస్సుకు నిదర్శనం అన్నారు. జిల్లా కేంద్రంలోని శనివారం మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ దివ్యాంగ పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని డి.పద్మ అనిల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకల్యాన్ని వీడి ఆత్మస్థైర్యం, మానసిక స్టైర్యంతో ముందుకు వెళ్లడం ద్వారా అద్భుతాలు సృష్టించడం జరుగుతుందన్నారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల నుండి ఇప్పటికే సుమారు ఐదుగురు విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించడం జిల్లాకే గర్వకారణమని, కేవలం స్నేహ సొసైటీ విద్యార్థులే కాకుండా మన భారత దేశంలో ఎంతోమంది శారీరక వైకల్యాన్ని అధిగమించి వివిధ రంగాల్లో రాణించడం జరిగిందన్నారు. ఎన్నో అద్భుతాలు సృష్టించడం జరిగిందన్నారు. అంగవైకల్యంతో జన్మించినప్పటికీ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం ఇచ్చినప్పుడే అంద విద్యార్థులైనప్పటికీ వివిధ రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తారని తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగ విద్యార్థులు తమలో దాగి ఉన్న మేదస్సుకు పదును పెట్టి రకరకాల సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించడం అభినందించదగ్గ విషయం అన్నారు. దివ్యాంగ విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంచే దిశగా కృషి చేస్తున్న స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ ఉపాధ్యాయ సిబ్బందిని ఆమె అభినందించారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు విజయనంద రావు, విజన్ ఎంపవర్ రాకేష్, ఆయా పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ అనేది జీవన మనుగడలో చాలా ముఖ్యమైందన్నారు. ఉదయం నుండి రాత్రి వరకు సైన్సు మీద ఆధారపడి ఉంటుందని తెలిపారు. సర్ సివి రామన్ అలాగే ఎంతో మంది నిపుణులు అద్భుతాలు సృష్టించిన విషయాలను విద్యార్థులకు సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను ఎంతో ఆసక్తిగా తిలకించి చేసిన ప్రదర్శనను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఎంతో అభినందించారు. పిల్లలను ఎప్పుడైనా ప్రోత్సహించినప్పుడే ఇలా ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జ్ఞాపికలు మెమోంటోలతో ఘనంగా సన్మానించారు.

## 'అరైవ్–అలైవ్' కార్యక్రమంలో
# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

**ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెంట్ పంపిణీ**




**గద్వాల ప్రతినిది ఫిబ్రవరి 28(నినాదం )**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్–అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం రెండవ దశలో భాగంగా జోగుళాంబ గద్వాల్ జిల్లాలో అలంపూర్ సర్కిల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నేషనల్ హైవే అంటారిటీ ఆఫ్ ఇండియా వారి కో ఆర్డినేషన్ తో శనివారం సాయంత్రం ఎన్ ఎచ్ 44 పై పుల్లూరు టోల్ ప్లాజా వద్ద ఆటో, లారీ, టాక్సీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మంది డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. డ్రైవర్ దృష్టి సామర్థ్యం రోడ్డు భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని, స్వల్ప నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశముందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ తన ఆరోగ్యం, ముఖ్యంగా కంటి చూపు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనం ఫిట్‌నెస్ ఎంత ముఖ్యమో, డ్రైవర్ ఫిట్‌నెస్ కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అవసరమైతే తగిన చికిత్స తీసుకుని కళ్లద్దాలు ఉపయోగించాలని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ సిస్టమ్ ను అలవర్చుకోవాలి అని తెలిపారు.

'అరైవ్–అలైవ్' కార్యక్రమం ప్రధాన లక్ష్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని తెలిపారు. ఒక నిమిషం మీరు చేసే నిర్లక్ష్యం మీ కుటుంబాన్ని రోడ్డున పాడేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు మరియు ప్రయాణికులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, పరిమిత వేగంతో ప్రయాణించాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని స్పష్టం చేశారు. అనంతరం ఎన్ ఎచ్ 44 పై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్లను స్వయంగా ధరింపజేయడం జరిగింది.

# నారాయణ స్కూల్‌లో ఉత్సాహంగా సైన్స్ ఫేర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (నినాదం):**




నగరంలోని సుభాష్ నగర్ నారాయణ స్కూల్ లో శనివారం సైన్స్ ఫేర్ విద్యార్థులు, తల్లిదండ్రులు, సందర్శకులతో ఉత్సాహంగా సాగింది. 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు గణితం, సైన్స్, పర్యావరణ అంశాలపై మోడళ్లు, ప్రయోగాలు ప్రదర్శించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక ఆసక్తితో తిలకించి, ప్రశ్నలు అడుగుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్య అతిథిలుగా ఏజీఎం శివాజి పటేల్, సూర్యవంశీలు హాజరయ్యారు. వారితో జెడస◌ీఓలు రాకేష్(హైస్కూల్), అజీమా (ఈ–ఛాంప్స్), కల్పన (ఈ–కిడ్జ్), ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు. అతిథులు విద్యార్థుల వివరణలు విని వారి ప్రయత్నాలను అభినందించారు. సందర్శకులు ప్రయోగాల్లోని కొత్తదనాన్ని, విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని మెచ్చుకున్నారు. ప్రశ్నాత్మక అభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ సైన్స్ ఫేర్ విజయవంతంగా ముగిసింది. ఇది పాఠశాల విద్యలో ప్రయోగాత్మక అభ్యాస దృష్టిని బలపర్చింది.

## దోమల నివారణకు చర్యలు చేపట్టిన
# ప్రజా ప్రతినిధులు, అధికారులు

**ఆర్మూర్, ఫిబ్రవరి 28 ( నినాదం)**



బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ పరిధిలో కమిషనర్ గోపు గంగాధర్, మున్సిపల్ చైర్పర్సన్ బొదిరే నాగమణి, వైస్ చైర్ పర్సన్ సట్ల లత, కౌన్సిలర్లు పరస కుశలత, అనంతరావు లో సమిష్టిగా మున్సిపల్ పరిధి లోని రెండో వార్డులో దోమల నివారణకై మున్సిపల్ సిబ్బందిచే పాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ లు మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో దోమల నివారణకై విడతల వారీగా పాగింగ్ చేయడం జరుగుతుందని వారు అన్ని వార్డులలోని కాలనీవాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బొద్దిరే నరసయ్య, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు,పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలో సైన్స్ సంబరాలు

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 28( నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లాలోని వీరాపురం దగ్గర ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ గురుకుల స్కూల్ లో శనివారం సైన్స్ సంబరాలను. నిర్వహించారు జాతీయ ఈ విజ్ఞాన ప్రదర్శనికి ముఖ్య అతిది గా డిస్ట్రిక్ కోఆర్డినేటర్ శ్రీమతి శోభారాణి హాజరైయ్యారు సైన్స్ ప్రదర్శనలో పలు ప్రదర్శనలు తిలకించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైన్స్ సంబరాలు నిర్వహించేది విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు చాలా బాగున్నాయి. జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శనలు ప్రదర్శించేలా విద్యార్థులు తయారు చేయాలని అధ్యాపకులకు సూచించారు. అలాగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు. మెస్ మరియు డార్మిటరీ తనిఖీ చేసారు. పాఠశాల ఆవరణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రామ్మూర్తి,కళ్యాణి,జ్యోతి లక్ష్మి , శ్రీనివాస్ రామ కృష్ణ, తేజ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్, భీమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినుల్లో భద్రత..
# జాగృతికి భరోసా సెంటర్ చైతన్య కార్యక్రమం

**భద్రత మీ హక్కు... అవగాహన మా బాధ్యత... గద్వాల్ భరోసా సెంటర్...!**

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 28 ( నినాదం)**




జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు భరోసా సిబ్బంది గట్టు మండల పోలీస్ స్టేషన్ ఎస్సై శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గట్టు గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం, మనోపాడు గురుకుల, గట్టు గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినుల భద్రత, మహిళా రక్షణ, డిజిటల్ చైతన్యం వంటి కీలక అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. మహిళలు, పిల్లలు ఎదుర్కొనే శారీరక, మానసిక, ఆన్‌లైన్ ప్రమాదాలపై వివరించి, భరోసా సెంటర్ అందించే చట్టపరమైన సహాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం, పోలీసు రక్షణ వంటి సేవలను తెలియజేశారు. ఫోక్సో చట్టంలోని ముఖ్యాంశాలను సులభంగా వివరిస్తూ, లైంగిక దుర్వినియోగం మరియు వేధింపులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" మధ్య తేడాలను ఉదాహరణలతో వివరించి, అనుచిత ప్రవర్తన ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్–100 పోలీస్ హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించాలని విద్యార్థులకు గుర్తు చేశారు. సైబర్ క్రైమ్‌పై ఎస్సై శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయడం, వ్యక్తిగత వివరాలు లేదా ఫోటోలు పంచుకోవడం, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయడం వలన సైబర్ మోసాలు, హరాస్మెంట్‌కు గురయ్యే ప్రమాదం ఉందని ఎస్సై గారు తెలిపారు. ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని, ఆన్‌లైన్‌లో మోసపోతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, సురక్షిత డిజిటల్ అలవాట్లు అలవరచుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ గౌడ్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శివాని, సపోర్ట్ పర్సన్ స్రవంతి, ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ అనూష, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 1 మార్చి 2026


### కుమ్మెర మల్లన్న జాతరలో పసికందు మృతిపై

# అంబేద్కర్ నగర్‌లో నిరసన జ్వాలలు

**నిందితులను శిక్షించాలని అంబేద్కర్ నగర్ సబ్బండ వర్గాల క్యాండిల్ ర్యాలీ**







**జవహర్ నగర్, ఫిబ్రవరి 28 (నినాదం):** నాగర్‌కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో వెలసిన మల్లన్న స్వామి జాతరలో చోటుచేసుకున్న అమానుష ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఆలయదర్శనం కోసం వెళ్ళిన రజక కుటుంబంపై జరిగిన రెడ్డిల దాడిలో రెండు నెలల పసికందు మృతి చెందడంపై ప్రజాగ్రహం పెల్లుబికుతోంది. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు సంఘాలు, అంబేద్కర్ నగర్‌లోని బీసీ నేతల ఆధ్వర్యంలో క్యండిల్ ర్యాలీ నిర్వహించాయి. కుమ్మెరగ్రామానికి చెందిన గణేష్, మౌనిక దంపతులు తమ రెండు నెలల కుమార్తెతో కలిసి మల్లన్న స్వామి దర్శనానికి వెళ్ళారు. బాధితుల కథనం ప్రకారం, ఆలయ ప్రవేశం వద్ద కొందరు వ్యక్తులు వారిని కులం పేరుతో దూషించి లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో జరిగిన తోపులాట మరియు దాడిలో, నిందితులు కాలితో తన్నడంతో తల్లి చేతిలో ఉన్న చిన్నారి కింద పడి తీవ్రంగా గాయపడింది. గాయపడిన పసికందును ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించింది. అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ నిరసనలో బీసీ సంఘాల నేతలు మాట్లాడుతూ, ఈ ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.దాడికి పాల్పడిన వారిపై వెంటనే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి.పోలీసుల నిష్పాక్షిక ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి.కుటుంబానికి న్యాయం: బాధిత రజక కుటుంబానికి ప్రభుత్వం రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. నిందితులపై ఎస్సీ/ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలి.రాజకీయ మరియు సామాజిక స్పందన ఈ ఘటనపై ఇప్పటికే జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ సి ) మరియు రాష్ట్ర బీసీ కమిషన్ సీరియస్ అయ్యాయి.తీన్మార్ మల్లన్న,బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం ప్రకటించడంతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ఒక పసికందు ప్రాణం పోవడానికి కారణమైన కుల వివక్షను సమాజం ఏమాత్రం సహించదు. బాధితులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు. నిరసనకారులు ఈ కార్యక్రమం లోపాల్గొన్నా వారు,మాజీ కార్పొరేటర్ మారగోని నాగరాణి,వెంకటేష్,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మన్,రాష్ట్రా ఉపాధ్యక్షులు సాంబ రాజ్ కుమార్,టీ ఆర్ ఆర్ ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, టీ ఆర్ ఆర్ ఎస్ మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షులు, పొలాస సాయి కుమార్, టీ ఆర్ ఆర్ ఎస్ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి పొలాస అశోక్, టీ ఆర్ ఆర్ ఎస్ అంబేద్కర్ నగర్ అధ్యక్షులు సి హెచ్ యాదగిరి,మూల సోమయ్య, కూటికంటి వెంకటేష్,అబ్బాగోని రాజ్ గౌడ్,రామకృష్ణ, భాస్కర్, ప్రభాకర్,డా.యాదగిరి ,బన్నీ,సైదులు, చెంద్రయ్య, లింగచారి, శోభన్, బిక్షపతి,రమేష్, శ్రీధర్, ఎం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ పనులను వెంటనే పూర్తి చెయ్యండి

**మాజీ కార్పొరేటర్ శ్రవణ్**



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 28(నినాదం) :** మల్కాజిగిరి డివిజన్ ఆనందబాగ్ లోని సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులను శనివారం స్థానిక కాలనీవాసుల అభ్యర్థన మేరకు మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు.
ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను కోరారు. శాంక్షన్ వచ్చి, పనులు మొదలై దాదాపు రెండు నెలలు గడుస్తున్నా ఇంకా పనులు ఎందుకు పూర్తి చేయట్లేదని అధికారులను ప్రశ్నించారు? పనులు నాణ్యతతో వెంటనే పూర్తి చెయ్యని యెడల మున్సిపల్ ఆఫీస్ ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, నందు, సునీల్, మురళి, మూర్తి, కార్తీక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు

**శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లు బాల మల్లయ్య**



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 28 (నినాదం) :** శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ సమక్షంలో నేరేడ్ మెట్, పలు ప్రాంతాల్లో వారానికి ఒకసారి పేదలకు అన్నదానం తోపాటు, నిరంతరం పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య అన్నారు. శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ వారం రోజులకు ఒకసారి నేరేడ్ మెట్ బస్టాండ్ వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాలమల్లయ్య ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద 300 మందికి అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలమల్లయ్య మాట్లాడుతూ శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొన్ని సంవత్సరాలుగా చలివెందరం, గోశాల నిర్వహిణ తో పాటు నిరుపేదలకు ఒక దుప్పట్ల పంపిణీ, నిత్య అవసరాల సరుకులు పంపిణీ లాంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సెర్ల అనిల్, లక్ష్మి, సురేష్, ఆకాష్, ఆర్య, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ వాహన బీమా రాకెట్ ముఠా అరెస్ట్

**భారీగా వాహన భీమా నకిలీ పత్రాలు, వాటి తయారీ యంత్రాలను స్వాధీనం**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం) :** నకిలీ వాహన బీమా పాలసీలు తయారు చేసి ప్రజలను మోసం చేస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ తెలిపారు. ఈ కేసులో మొత్తం తొమ్మిది మంది నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి మృణాల్ కుమార్ ఫిర్యాదు మేరకు, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్‌ఎల్‌బి నగర్, పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు ప్రముఖ బీమా సంస్థల పేర్లతో నకిలీ వాహన బీమా పత్రాలను తయారు చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు ఫిర్యాదు ఆధారంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు . ఈ సమాచారం ఆధారంగా ప్రత్యేక బృందంతో ఈ నెల 27వ తేదీన ఎన్‌ఎల్‌బి నగర్‌లో దాడులు నిర్వహించి రఘుల రవి, శివ కుమార్, ఎస్. కుర్తి మాణిక్యరావు, కొత్త బాబు రావు, రఘుల మహేష్, తదాకల గిరిధర్ గౌడ్, మోర నరసింహ, కుందుంగారి నాగరాజు, జెర్పుల కిషన్‌లను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ గడ్డం మల్లేష్ పేర్కొన్నారు. నిందితుల వద్ద నుంచి భారీగా నకిలీ వాహన బీమా పత్రాలు, స్టాంపులు, వాటి తయారీకి ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అత్యవసరంగా బీమా రెన్యువల్ అవసరమైన వాహనదారులను లక్ష్యంగా చేసుకుని ఈ ముఠా వ్యవస్థీకృతంగా పనిచేస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈ ముఠా తో సంబంధం అన్న ఇతరులను కూడా విచారించి అరెస్ట్ చేస్తామన్నారు. ఈ నకిలీ పాలసీల వల్ల ప్రజలు మోసపోవడమే కాకుండా ప్రమాదాల సమయంలో చట్టపరమైన, ఆర్థిక సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. వాహన బీమా తీసుకునే ముందు అధికారిక వెబ్‌సైట్లు లేదా కంపెనీ ఏజెంట్ల ద్వారా ధృవీకరణ చేసుకోవాలని వాహనదారులకు, ప్రజలకు సూచించారు.

### సరదా విద్యాపీఠం ఆలయ

## భూముల వివాదం తీవ్రం



**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 28(నినాదం) :** కోకాపేట్ నియో పోలీస్ పరిధిలో ఉన్న శారద విద్యాపీఠానికి చెందిన భూమిని ప్రభుత్వం వాటర్ బోర్డు అవసరాల కోసం కేటాయించింది. తమ భూమిని ప్రభుత్వం తీసుకోవడంపై ఆలయ వర్గాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవడంతో ఈ వివాదాన్ని పరిష్కరించే దిశగా ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలని నిర్ణయించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం ఈ చర్యలు చేపట్టింది: శంషాబాద్‌లోని సర్వే నంబర్ 725/19లో గల హెచ్‌ఎండిఏ భూమిని 2 ఎకరాలు శారద విద్యాపీఠానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కేటాయింపుకు సంబంధించిన వివరాలను శంషాబాద్ తాసిల్దార్ రవీంద్ర దత్తు శనివారం మీడియాకు సమావేశంలో వెల్లడించారు. ఆలయ భూమిని వాటర్ బోర్డుకు ఇవ్వడం వల్ల తలెత్తిన అసంతృప్తిని తగ్గించేందుకు, ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ కేటాయింపును వేగంగా చేపట్టారు.

## ఘనంగా టైలర్స్ డే




**అల్వాల్, ఫిబ్రవరి 28 ( నినాదం) :** మేరు సంఘం తెలంగాణ జోన్ -11 (అల్వాల్) వారి ఆధ్వర్యంలో లోతుకుంట లోని కార్యాలయంలో "టైలర్స్ డే" ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కుట్టు మిషన్ కనిపెట్టిన "విలియమ్స్ హోవే" జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రాపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతు టైలర్ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న మేరు కులస్తులు ఆర్థికంగా సామాజికంగా చాలా వెనుకబడి ఉన్నారని వారికి ప్రభుత్వ పరంగా 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని, ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయి కాబట్టి హెల్త్ కార్డులు ఇవ్వాలని, త్వరలో మేరు కార్పొరేషన్కు పూర్తి పాలకవర్గాన్ని నియమించి వాటికి నిధులు విడుదల చేసి టైలర్ వృత్తి చేస్తున్న వారికి ఆర్థిక సహకారం అందించాలని, అదేవిధంగా ప్రభుత్వం ఇస్తున్న ఇండ్ల పథకంలో మేరు వారికి ఇండ్లు ఇవ్వాలని, ప్రభుత్వ సంస్థలలో కుట్టుకు సంబంధించిన యూనిఫామ్ లు కుట్టడానికి మా వారికి అవకాశం ఇవ్వాలని, అధునాతన కుట్టు మిషన్లు మేరు వారికి ఉచితంగా ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాపర్తి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి డి వెంకటేష్, ఉపాధ్యక్షులు బాలయ్య, గోపాల్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయకండి

### గ్రామస్థుల ఫిర్యాదు





**కొడంగల్, ఫిబ్రవరి 28(నినాదం) :** బొమ్మరాజ్ పెట్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి రెడ్డి మల్లేషమును బదిలీ చేయరాదని గ్రామస్తులు శనివారం భూమిరాస్పేట్ మండల అభివృద్ధి అధికారి కి ఫిర్యాదు చేశారు రెడ్డి మల్లేశం గ్రామాభివృద్ధికి చొరవ తీసుకుంటున్నారని గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఇటువంటి పనిచేసే అధికారిని వేరే చోటకు బదిలీ చేయరాదని ఇలా బదిలీ చేసే గ్రామ అభివృద్ధి ఆగిపోతుందని గతంలో ఉన్నటువంటి పంచాయతీ కార్యదర్శులు ఎవరూ కూడా ఈ విధంగా ప్రజలకు అందుబాటులో ఉండడం గానీ అభివృద్ధిలో చొరవ తీసుకోవడం గానీ ఇంత పూర్తి స్థాయిలో జరిగేది లేదని ఆ లేఖలో పేర్కొన్నారు. మారుమూల గ్రామమైన లింగంపల్లి అభివృద్ధి జరగాలంటే రెడ్డి మల్లేశం పంచాయతీ కార్యదర్శి గా కొనసాగాల్సిందేనని ఆ లేఖలో పేర్కొన్నారు తాను ఎలాంటి అవినీతికి పాల్పడడం లేదని విధులకు గైర్హాజరవ్వడం లేదని విధి నిర్వహణలో తన వంతు బాధ్యత పోషిస్తున్నారని ఎంపీడీవోకు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుంజ హనుమంతు ప్రభు మల్లేశం రమేష్ రామచందర్ పరశురాం శీను, లక్ష్మణ్ కృష్ణ శ్రీనివాస్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా అధికారుల ఆదేశం ప్రకారం డిప్యుటేషన్ -ఎంపిడిఓ వెంకన్ గౌడ్**

జిల్లా అధికారుల నుండి డిప్యూటేషన్ కాపీ వచ్చిందని, జిల్లా అధికారుల ఆదేశం మేరకే లింగంపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిని వేరే గ్రామానికి డిప్యూటేషన్ పై పంపించడం జరుగుతుంది. ఇందులో ఎలాంటి అవమానాలకు తావు లేదని, ఎవరి ప్రమేయం కూడా లేదని ఎంపీడీవో వెంకన్న గౌడ్ తెలిపారు.

## గాజులరామారం సర్వేనెంబర్ 307లో 20 ఎకరాలు క్రీడా ప్రాంగణానికి కేటాయించాలి

**తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఆకుల సతీష్ బృందం**





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్వే నం. 307 లోని 317 ఎకరాల ప్రభుత్వ భూమిలో 20 ఎకరాలను క్రీడా ప్రాంగణం కోసం కేటాయించాలని కుత్బుల్లాపూర్ తహసిల్దార్ కు ఆకుల సతీష్, నల్లా జై శంకర్ గౌడ్ లు వినతి పత్రం అందజేశారు.నిజాంపేట్, కుత్బుల్లాపూర్ ప్రాంత ప్రజల మానసిక, శారీరక ఉల్లాసం, ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా సర్వే నం. 307లో గాజుల రామారం గ్రామ పరిధిలో ఉన్న మొత్తం 317 ఎకరాల ప్రభుత్వ భూమిలో కనీసం 20 ఎకరాలను సమగ్ర క్రీడా ప్రాంగణంగా కేటాయించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో కు అందించిన వినతిపత్రంలో కోరారు. సమర్పించబడింది.

**బౌరంపేట సర్వే నెంబర్ 166/1 ప్రభుత్వ భూమిలో రుద్రా కన్స్ట్రక్షన్ అక్రమ నిర్మాణాలు తొలగించాలి.**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మండలం బౌరంపేట సర్వే నెంబర్ 166/1 ప్రభుత్వ భూమిని రుద్రా కన్స్ట్రక్షన్ యాజమాన్యం ఆక్రమించుకొని అక్రమంగా రోడ్లు వేయడం కాకుండా రోడ్ల నిర్మాణంలో కూడా ప్రభుత్వ భూమి ఆక్రమించుకుంటున్నారు.పూర్తి అనుమతులు రాకుండానే నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎమ్మార్వో కు, డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో ఆకుల సతీష్ బృందం ఫిర్యాదు చేశారు.

## ప్రజలకు స్వచ్ఛమైన.. తాగునీటిని అందించడమే లక్ష్యం

**ఉత్తమ సేవలకు అవార్డు అందజేత.**
**బాలవికాస హైదరాబాద్**
**డివిజన్ డైరెక్టర్ బూడిద వెంకటేష్**






**జవహర్ నగర్, ఫిబ్రవరి 28 (నినాదం):** ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడమే తమ లక్ష్యమని బాలవికాస స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ డివిజన్ డైరెక్టర్ బూడిద వెంకటేష్ అన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ జవహర్ నగర్ కు చెందిన బాల వికాస స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ డివిజన్ డైరెక్టర్ వెంకటేష్ ఉత్తమ సేవలు కనబరిచినందుకు శనివారం హనుమకొండలో నిర్వహించిన మహాసభలో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ల అభివృద్ధి కోసం కమిటీలు ఎంతో దోహద పడతాయని నాణ్యత గల వాటర్ క్యాన్లను ప్రజలకు అందజేస్తున్నామన్నారు. బాలవికాస సంస్థ హైదరాబాద్ మహానగర ప్రజలకు తాగునీటిని అందిస్తూ మన్ననలు పొందుతుందని తెలిపారు. ఉత్తమ సేవల గాను ఈ అవార్డు అందుకున్నందుకు ఆనందంగా ఉందని దాంతో నాపై మరింతగా బాధ్యత పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, తెలంగాణ
01 మార్చి 2026


### జడ్పిహెచ్ఎస్ మేడపల్లి హైస్కూల్లో
## ఘనంగా స్ఫూర్తి ప్రోగ్రామ్



**నల్లబెల్లి, ఫిబ్రవరి 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ మేడపల్లి హై స్కూల్లోస్ఫూర్తి ప్రోగ్రామ్‌ను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు అతిథులకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. లక్ష్యసాధనకు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన అవసరమని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరగలరని, ఇందుకు కృషి నిబద్ధత ప్రధానమని చెప్పారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు స్ఫూర్తి ప్రోగ్రామ్ ఉద్దేశ్యాన్ని వివరించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,పెంపొందించడం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేయడం, సామాజిక బాధ్యతను గుర్తుచేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆసక్తిగా ప్రసంగాలు విని సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

## నాగరాజుపల్లి 5వ వార్డులో సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన

### ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశాలతో గ్రామాభివృద్ధికి వేగం



**నల్లబెల్లి, ఫిబ్రవరి 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం పరిధిలోని నాగరాజు పల్లి గ్రామంలోని 5వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసి ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమం గ్రామ ప్రజల్లో కొత్త ఆశలను నింపింది.గ్రామ సర్పంచ్ ఎరుకల లలిత రఘున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విష్ణు, 5వ వార్డు సభ్యులు, 6వ వార్డు సభ్యుడు ఊటుకూరి కృష్ణగౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బైరి వెంకటేశ్వర్లు, మద్ది మేడారం ట్రస్ట్ చైర్మన్ పప్పు రాజేష్ గౌడ్, వాళ్ళే పైడి, క్లస్టర్ ఇంచార్జి ఏడాకుల సంపత్ రెడ్డి, చిట్యాల ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఆకుల సతీష్, శేఖర్, సన్నీ, రఘుపతి, సంపత్, రవి, వీరస్వామి, మల్లయ్య తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి దిశగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సీసీ రోడ్డు నిర్మాణంతో 5వ వార్డు ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, వర్షాకాలంలో చిత్తడిబారిన పడే సమస్యలు తొలగిపోతాయని పేర్కొన్నారు. విద్యార్థులు, వృద్ధులు, మహిళలు సులభంగా ప్రయాణించే అవకాశముంటుందని తెలిపారు.గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న రహదారి సమస్యకు పరిష్కారం లభించడం, ఆనందదాయకమన్నారు. ప్రజల సహకారం, నాయకుల కృషి, ప్రభుత్వ మద్దతు కలిసి వస్తే గ్రామాలు సర్వాంగసుందరంగా అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆశిస్తూ, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వార్డు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రానైట్ క్వారీలకు అనుమతులు ఇవ్వద్దు!

**గతంలో ఉన్న క్వారీల వల్లే బ్లాస్టింగ్‌తో పంటలు, ఇళ్లకు తీవ్ర నష్టం...**

**మళ్లీ మరో రెండు గ్రానైట్ ల కోసం ప్రజాభిప్రాయ సేకరణ...**

**ప్రజా అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని కంపెనీలకు అనుమతులు ఇవ్వద్దు...**

**తూతు మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ...**





**కోదాడ, ఫిబ్రవరి 28 (నినాదం):** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం మొగలాయి కోట గ్రామంలో గ్రానైట్ క్వారీల ఏర్పాటుపై ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ గ్రామంలో భూగర్భ గ్రానైట్ తవ్వకాల కోసం రెండు క్వారీలకు సంబంధించి శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఎంఎస్/కేఎన్ఆర్‌కే గ్రానైట్ ఇండస్ట్రీస్‌కు 3.09 హెక్టార్లు, ఎంఎస్/శ్రీ వెంకట సాయి గ్రానైట్‌కు 4.25 హెక్టార్లలో తవ్వకాల అనుమతుల కోసం ఈ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.. గ్రామానికి కలిగే ప్రయోజనాలు, ఉపాధి అవకాశాలపై స్పష్టత ఇవ్వకుండా కేవలం విధి నిర్వహణ కోసమే సమావేశం నిర్వహించినట్లు గ్రామస్తులతో పాటు ఎన్జీవోలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కంపెనీ కోసం చెట్లను నరికి వేశారు**

కంపెనీ అనుమతుల కోసం పచ్చని మామిడి చెట్లను పూర్తిగా నరికే వేసి కంపెనీ ఏర్పాటు చేయాలని గ్రానైట్ నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారని. ఇప్పుడే చెట్లను నరికి వేసిన వారు భవిష్యత్తులో పర్యావరణాన్ని కాపాడుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. క్వారీలకు అనుమతులు ఇస్తే మొగలాయకోట గ్రామం పూర్తిగా కాలుష్యం అవుతుందని భవిష్యత్తులో మొగలాయి కోట గ్రామం ఒకటి ఉండేది అని చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఎన్జీవోలు అభిప్రాయపడుతున్నారు.

**ఇళ్ల గోడల్లో పగుళ్లు -- చర్యలు తీసుకోవాలన్న డిమాండ్..**

ఇప్పటికే గ్రామ శివారులో ఏర్పడ్డ క్వారీల వల్ల బ్లాస్టింగ్లు జరుగుతున్నాయని, క్వారీలకు అనుమతులు ఇవ్వద్దని కోరుతున్న అధికారులు పెడచెవుల పెడుతున్నారని గ్రామస్తులు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు. గ్రామానికి సమీపంలో జరుగుతున్న బ్లాస్టింగ్ కారణంగా కొన్ని ఇళ్ల గోడల్లో పగుళ్లు ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పిల్లలు, వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. గతంలో వద్దని వారించిన పరిమిషన్లు ఇచ్చారని మళ్లీ తిరిగి కొత్త క్వారీలకు పర్మిషన్ ఇచ్చి పర్యావరణాన్ని పూర్తిగా దెబ్బతినేలా అధికారులు వ్యవహరిస్తున్నారని మరో ఆరోపిస్తున్నారు. కంపెనీలు ధనార్జన ధ్యేయంగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు చెప్పిన మాటలను పట్టించుకోవటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితులలో క్వారీలకు అనుమతులు ఇవ్వద్దని పలువురు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు... ప్రజా అభిప్రాయ సేకరణ అని చెప్పిన అధికారులు పోలీసులను ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు...

**బోరు బావులకు ప్రమాదం..**

క్వారీల్లో జరుగుతున్న భారీ బాంబు పేలుళ్లతో అందరికంటే రైతులు తీవ్ర ఆందోళ న చెందుతున్నారు. పేలుళ్ల ధ్వని కాలుష్యం, ప్రకంపనలు కేవలం ఇళ్లకు పగుళ్ల సృష్టించడమే కాదు. భూగర్భంలో మార్పులు తెచ్చి బోరు మోటారు బావులను కూల్చివేసే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. ఇప్పటికే కొన్ని బోరు బావులు దెబ్బతిని కూడుకుపోయాయని దీనివల్ల వేసవిలో తాగునీరు, వ్యవసాయానికి నీరు కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేలుళ్లతో భూమి లోపల పగుళ్లు ఏర్పడి, మట్టి, రాళ్లు బోరు బావి లోపలికి కూరుకుపోతున్నాయని, కొన్ని బావుల్లో కేసింగ్ పైపులు కూడా దెబ్బతిన్నాయని తెలిపారు.

**క్వారీలకు అనుమతులు ఇవ్వద్దు..**

గ్రామ శివారులో ఏర్పాటు చేయాలనుకుంటున్న ఎంఎస్/కేఎన్ఆర్ కే గ్రానైట్ ఇండస్ట్రీలకు ఎట్టి పరిస్థితులలో అనుమతులు ఇవ్వొద్దంటూ మొగలాయి కోటం గ్రామస్తులు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం అనుమతులను ఇవ్వకుండా ఆపాలని వారు కోరుతున్నారు. ప్రజల అభిప్రాయాలను అధికారులు పరిగణంలోకి తీసుకుంటారా లేదా చూడాలి? ఇదిలా ఉండగా శుక్రవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి సంబంధించి మండలంలోని అధికారులకు కేవలం ఒక గంట ముందు మాత్రమే సమాచారం ఇవ్వడం కొసమెరుపు..

## కేజీబివి నల్లబెల్లి పాఠశాలలో స్ఫూర్తి--లైఫ్ స్కిల్స్ కార్యక్రమం





- **10వ తరగతి విద్యార్థులు లక్ష్యసాధన దిశగా కృషి చేయాలి**
- **ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోండి**
- **చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ చంద్రకళ**

**నల్లబెల్లి, ఫిబ్రవరి 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణగా చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించగలరని చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ చంద్రకళ పేర్కొన్నారు. శనివారం నల్లబెల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించిన స్ఫూర్తి -- లైఫ్ స్కిల్స్,కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వారి ప్రీ ఫైనల్ పరీక్షల మార్కులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చదువు స్థాయి, బలహీనతలు, బలాలను పరిశీలించి వారికి అవసరమైన సూచనలు చేశారు. రోజువారీ పునశ్చరణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రతిరోజూ సమయపాలనతో చదువుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో ఆత్మవిశ్వాసం, ప్రశాంతత, సమయ నిర్వహణ ఎంతో కీలకమని వివరించారు.మంచి మార్కులు సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల, కృషి తప్పనిసరని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని దానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.

నేటి పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌కు ఉన్న ప్రాముఖ్యతను వివరించి, ప్రతిరోజూ ఇంగ్లీష్‌లో మాట్లాడేందుకు, చదవడానికి, వ్రాయడానికి, ప్రయత్నించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. లైఫ్ స్కిల్స్ కార్యక్రమాల ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ నమూనాలు, ప్రదర్శనలు ఆమె పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసిస్తూ శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తి పెంపొందించు కోవాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు.అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, వాష్‌రూమ్స్, రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయాలు తెలుసుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఓ సునీత, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్తేజం నింపుతూ విజయవంతంగా ముగిసింది.

## రంగాపురంలో రాజకీయ మార్పులు

### కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరికలు



**నల్లబెల్లి, ఫిబ్రవరి 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో జరిగిన రాజకీయ పరిణామం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు, 2వ వార్డు అభ్యర్థి రాపర్తి రాజు, 7వ వార్డు అభ్యర్థి బాలభద్ర రాజు, 4వ వార్డు అభ్యర్థి మచ్చిక నర్సింహాస్వామి భారతీయ జనతా పార్టీలో చేరారు.గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.కార్యక్రమానికి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో బీజేపీ క్రమంగా బలపడుతోందని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజల మద్దతు పెరుగుతుండడం పార్టీ అభివృద్ధికి దోహదపడుతోందని తెలిపారు. ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో బీజేపీ వైపు ఆకర్షితులవడం రాజకీయ వాతావరణంలో మార్పుకు సంకేతమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశలను, నెరవేర్చడంలో విఫలమైందని విమర్శిస్తూ, రాబోయే రోజుల్లో బీజేపీనే బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాల వరకు తీసుకెళ్లి ప్రజలకు చేరవేయడంలో ప్రతి నాయకుడు కృషి చేయాలని సూచించారు.కొత్తగా పార్టీలో చేరిన నాయకులు గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో చురుకుగా పనిచేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకు సిద్ధమని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్, జిల్లా నాయకులు వల్లే పర్వతాలు, ఓబీసీ మోర్చా మండల నాయకులు ములక రాజేష్, యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ, రాపర్తి అనిల్ తదితరులు పాల్గొన్నారు.రంగాపురంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమం స్థానిక రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపనుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## పౌర హక్కులపై అవగాహన అవసరం



**నూతనకల్,జనవరి 28 (నినాదం):** సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దని రెవెన్యూ అధికారులు శనివారం వెంకేపల్లి గ్రామంలో పౌర హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు.పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్ని కులాలు వర్గాల వారు సోదర భావంతో మెలగాలని బడి,గుడి అందరికీ సమానమేనని వాటిల్లోకి ఎవరైనా పోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయకుమార్,ఆర్ఐ హస్సేన్ అలీ,జిపిఓ సురేఖ,అనిల్,పంచాయతీ సెక్రెటరీ వెంకన్న,ఫీల్డ్ అసిస్టెంట్ బసవయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం

- **మత్తు పానీయాల బారిన పడితే భవిష్యత్ అంధకారమే**
- **పదవ తరగతి విద్యార్థులకు సమగ్ర మార్గదర్శనం చేసిన రిటైర్డ్**
- **ఎంఈఓ మాలోత్ దేవా**




**నల్లబెల్లి, ఫిబ్రవరి 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి మాలోత్ దేవా సూచించారు. స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా శనివారం నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పానీయాలు, నిషేధిత పదార్థాల వినియోగం ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, కుటుంబ గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని, భవిష్యత్తు అవకాశాలను కూడా దెబ్బతీస్తాయని వివరించారు. చిన్న వయస్సులో అలవాటైన చెడు వ్యసనాలు జీవితాన్ని పూర్తిగా మారుస్తాయని హెచ్చరించారు. క్షణికానందం కోసం తీసుకునే నిర్ణయాలు దీర్ఘకాలిక నష్టాలకు దారి తీస్తాయని చెప్పారు. యువత మంచి స్నేహితుల సహవాసం, క్రీడలు, పుస్తక పఠనం, సృజనాత్మక కార్యక్రమాలపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో అనుబంధం పెంచుకోవడం ద్వారా సరైన మార్గంలో ముందుకు సాగవచ్చని తెలిపారు.త్వరలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ప్రత్యేక సూచనలు చేశారు. సమగ్ర పునశ్చరణ ప్రణాళిక రూపొందించుకోవాలని, బలహీనమైన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పరీక్షల సమయంలో సమయపాలన పాటిస్తూ ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి సమాధానాలు స్పష్టంగా రాయాలని చెప్పారు. ఒత్తిడిని దూరంగా ఉంచుకుని ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ప్రోత్సహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంభి వసంత మాట్లాడుతూ విద్యార్థులలో చైతన్యం పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, శ్రీధర్ బాబు, గిన్నారపు బుచ్చన్న, శోభారాణి, హేము, జ్యోతి, వసీం సుల్తానా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ ఉత్తేజభరిత వాతావరణంలో ముగిసింది.



# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 1 మార్చి 2026


## బండి సంజయ్‌పై విమర్శలు అసహ్యం

**-అభివృద్ధిపై అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయవద్దు**

**-బీఆర్ఎస్ నేత చల్లా హరిశంకర్‌కు**

**సోమిడి వేణు ప్రసాద్ ఘాటు హెచ్చరిక**



**కరీంనగర్, ఫిబ్రవరి 28(నినాదం):**
కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడా నికి బీఆర్ఎస్ పట్టణ అధ్య క్షుడు చల్లా హరిశంకర్‌కు నైతిక హక్కు లేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షు డు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ తీవ్రంగా హెచ్చరించారు. శనివారం కరీంనగర్‌లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు.కరీంనగర్ ప్రజల ఆశీర్వాదంతో బండి సంజయ్ రెండు సార్లు ఎంపీగా విజయం సాధించారని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతిపక్షాల కుట్రలను ఎదుర్కొంటూ బీజేపీ కార్పొరేటర్ల విజయానికి సంజయ్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించి 19 మంది మహిళా కార్పొరేటర్లు గెలవడానికి ఆయన కృషి చేశారని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేక పుస్తకం విడుదలైందని, విమర్శలు చేసే వారు ముందుగా దానిని చదవాలని సూచించారు. స్మార్ట్ సిటీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపిందని ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోదీ బండి సంజయ్ సేవలను గుర్తించి కేంద్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించారని, దేశ నాయకత్వానికి ఆయన పనితనం తెలిసినా, స్థానిక బీఆర్ఎస్ నేతలు అర్థం చేసుకోకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.అభివృద్ధి విషయాలపై స్పష్టత ఇవ్వకుండా బీజేపీపై విమర్శలు చేయడం సరికాదని, ఇకపై అనవసర ఆరోపణలు చేస్తే సహించబోమని వేణు ప్రసాద్ హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్పొరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌తోనే దేశ అభివృద్ధి

**- ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం**

**-మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్**



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 28(నినాదం):**
భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది 28 ఫిబ్రవరి 1928న భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ చేత రామన్ ఎఫెక్ట్‌ని కనుగొన్నది.ఈ విజయాన్ని పురస్కరించుకుని, శాస్త్రీయ అవగాహనను పెంపొందించడానికి, భారత ప్రభుత్వం 1986లో ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించింది.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు.మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ప్రతిభచూపిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, బహుమతులు అందజేసి అభినందించారు.మరిపెడ మండలం సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను ఉపాధ్యాయులు పరిశీలించారు.సైన్స్ క్విజ్,వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. సైన్స్‌తోనే దేశం అభివృద్ధి జరుగుతుందని,కరోనా వంటి కష్ట కాలంలోనూ మన శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ తయారు చేసి ఎన్నో దేశాల ప్రజలను కాపాడారని సిఐ రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ అనిత దేవి,హెచ్ఎం సునీల్,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి చూపు బాగుంటేనే ప్రమాదాల నియంత్రణ

**-సీఐ రాజ్ కుమార్ గౌడ్**



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 28(నినాదం):**
డ్రైవర్ల కంటిచూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రెండో విడతలో భాగంగా మరిపెడ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఆటో,లారీ డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 70 మంది ఆటో,లారీ డ్రైవర్లు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా కంటి అద్దాలు అందించేందుకు డాక్టర్ సురేందర్ ఐ స్పెషలిస్ట్,ఐ గ్లాసెస్ రవీందర్ వారు సహకారం అందించారు.అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని లక్ష్యంగా సీఎం అరైవ్ అలైవ్ ప్రారంభించినట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నిబంధనలో డ్రైవర్ల పాత్ర కీలకమని అన్నారు.ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు కంటి చూపు పై మరింత శ్రద్ధ వహించాలని తెలిపారు. ముఖ్యంగా కంటి చూపుతో బాధపడేవారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే ఆస్కారం అధికమని తెలిపారు. కంటిచూపు బాగుంటే ట్రాఫిక్ సిగ్నల్స్,రహదారి సూచనలను గుర్తించడం ద్వారా సురక్షితమైన డ్రైవింగ్ చేయగలమని సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వీరభద్రారావు,రెండవ ఎస్సై కోటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది,వైద్య సిబ్బంది మరియు స్థానిక వాహనదారులు పాల్గొన్నారు.

**- స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్న మరిపెడ పోలీసులు**

మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్,ఎస్సై వీరభద్రం,రెండో ఎస్సై కోటేశ్వరరావు పోలీస్ సిబ్బంది పాల్గొని స్వయంగా కంటి పరీక్షలు చేయించుకుని రోడ్డు భద్రతలో శారీరక ఆరోగ్య ప్రాముఖ్యతను తెలియజేశారు.

## ఉచిత నైపుణ్యశిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- పరిశ్రమల శాఖ జీఎం సిద్దార్థ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ, యువతీ యువకు లకు వై ఎస్ కె ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థవివిధ కోర్సులలో ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకా శాలు కల్పించనున్నట్లు పరిశ్రమల శాఖ జీఎం సిద్దార్థ తెలిపారు. సాఫ్ట్ స్కిల్ కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్, బిజినెస్ ప్రాసెస్ మేనేజ్మెంట్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ వంటి అంశాలపై ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ అనంతరం జాబ్ గ్యారంటీ ఉంటుందని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఆధార్, పాన్ కార్డ్, విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో టాస్క్ కార్యాలయం, మొదటి అంతస్తు, ఐటి టవర్, కరీంనగర్‌లో సంప్రదించాలని, మొదటి బాచ్ మార్చి 02 నుండి 22 వరకు జరుగనున్న ట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.

# సిర్పూర్ పేపర్ మిల్లులో రక్తపు చారలు

**ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల ప్రాణాలపై లేదా**

**యమపాశంగా మారుతున్న యంత్రాలు**

**సిర్పూర్ మిల్లులో తప్పిన పెను ప్రమాదం**

**లాభాల వేటలో యాజమాన్యంసేఫ్టీ లేదు**

**సెక్యూరిటీ లేదు**

**కాంట్రాక్ట్ కార్మికుడికి తీవ్ర గాయాలు**




**కాగజ్ నగర్ ఫిబ్రవరి 28 నినాదం:**
పరిశ్రమలంటే కేవలం యంత్రాలు, ఉత్పత్తులు మాత్రమే కాదు వేల కుటుంబాలకు ఆధారమైన కార్మికుల చెమట చుక్కలు కానీ, కాగజ్‌నగర్‌లోని సిర్పూర్ పేపర్ మిల్లు లో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. యాజమాన్యానికి కావాల్సింది కేవలం టన్నుల ఉత్పత్తి మాత్రమే తప్ప ఆ పని చేస్తున్న కార్మికుడి ప్రాణం కాదని తాజా ఘటన మరోసారి నిరూపించిందిశనివారం మిల్లులో విధులు నిర్వహిస్తున్న నాగరాజు అనే కాంట్రాక్ట్ కార్మికుడు కంప్రెషర్ వద్ద పని చేస్తుండగా, ప్రమాదవశాత్తూ ఫ్యాన్‌లో ఇరుక్కుపోయాడు. తోటి కార్మికుడు అప్రమత్తంగా వ్యవహరించి పక్కకు లాగడంతో ప్రాణాపాయం తప్పింది కానీ, తీవ్ర గాయాలపాలైన నాగరాజు ప్రస్తుతం హైదరాబాద్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నాడు

**ప్రశ్నార్థకంగా మారిన భద్రత**

సిర్పూర్ పేపర్ మిల్లు లాభాల బాటలో పయనిస్తున్నప్పటికీ కార్మికుల భద్రత విషయంలో మాత్రం దమ్మిడి ఖర్చు చేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పని భారం పరిమితికి మించి పని చేయించడం, టార్గెట్ల పేరుతో ఒత్తిడికి గురి చేయడం నిత్యకృత్యమైందిపరికరాల కొరత కనీస సేఫ్టీ కిట్లు, గ్లౌజులు, హెల్మెట్లు, రక్షణ కవచాలు లేకుండానే ప్రమాదకరమైన యంత్రాల వద్ద కార్మికులను పనిలోకి దింపుతున్నారు.శిక్షణ లేని కాంట్రాక్ట్ విధానం తక్కువ జీతానికి దొరుకుతున్నారని కాంట్రాక్ట్ కార్మికులను తీసుకుంటున్న యాజమాన్యం, వారికి యంత్రాల నిర్వహణపై కనీస అవగాహన కల్పించడం లేదు.మా ప్రాణాలకు గ్యారెంటీ ఏది గతం నుంచి ఎంతోమంది ప్రాణాలు పోయినా, అంగవైకల్యం పాలైనా యాజమాన్యం తీరు మారడం లేదు. ఉత్పత్తి కోసం మమ్మల్ని బలిపశువులను చేస్తునరు

**నిర్లక్ష్యానికి అంతం ఎప్పుడు**

గతంలోనూ ఇక్కడ అనేక ప్రమాదాలు జరిగాయి విచారణల పేరుతో కాలయాపన చేయడం ఏదో కొంత పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం యాజమాన్యానికి అలవాటుగా మారింది కార్మికులకు ఎవరికైనా ప్రమాదం జరిగితే కనీసం వారి కుటుంబ సభ్యులకు కూడా ఇంటిమేషన్ ఇవ్వకుండా ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేసి ఆసుపత్రులకు వెనుక గేటు నుండి తరలిస్తూ ఉంటారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదం జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించడంలో మిల్లు యాజమాన్యం ఘోరంగా విఫలమవుతోంది.నాగరాజుకు మెరుగైన ఉచిత వైద్యం అందించి, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి.

**మిల్లులో వెంటనే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి**

కాంట్రాక్ట్ కార్మికులందరికీ పూర్తిస్థాయి బీమా, రక్షణ పరికరాలు అందించాలి.కార్మికుల రక్తాన్ని కళ్లచూస్తూ లాభాలను కూడబెట్టుకోవడం అభివృద్ధి అనిపించుకోదు. ఇప్పటికైనా అధికారులు, యాజమాన్యం స్పందించి సిర్పూర్ పేపర్ మిల్లును మృత్యు కుహరంగా మారకుండా కాపాడాల్సిన అవసరం ఉంది ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి తగు జాగ్రత్తలు తీసుకుంటుందా లేదా చూడాలి.

## దాగేటి ఉదయ్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



ధర్మారం ఫిబ్రవరి 28 (నినాదం) :
మండల కేంద్రం లో ఈరోజు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దాగేటి ప్రవీణ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉదయ్ ఆధ్వర్యంలో మేర సంఘం వారు టైలర్స్ డే ను ఘనంగా నిర్వహించారు సతీష్ మేర సంఘం సభ్యులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు ఈ సందర్భంగా మీరసంగం అధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అమెరికా దేశంలో 1819 లో జన్మించిన విలియమ్స్ హో అతి చిన్న వయసులో 1845 లో కుట్టు మిషన్ రూపొందించి ఫిబ్రవరి 28 ప్రపంచానికి అంకితం ఇచ్చారు కానీ యంత్రాన్ని ఉపయోగించి దర్జీ వృత్తిని ప్రపంచానికి పరిచయం చేసిన మొట్టమొదటి భారతీయుడు శ్రీ జటగిరి శంకర దాసమయ్య పేరు మీద ఇదే రోజున ప్రపంచ దర్జీ కళ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆనవాయితీగాజరుపుతున్నారని, అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉదయ్ మాట్లాడుతూ టైలర్ వృత్తి మీద ఆధారపడి ఎంతోమంది వివిధ కులాల వాళ్ళు జీవిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో తెలంగాణ మేరు ఫెడరేషన్ ఇచ్చి ఆదుకొందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఓదెల నరేష్ కోశాధికారి కందుల సతీష్ ఉపాధ్యక్షుడు కొండయ్య కొత్తకొండ నగేష్ ప్రచార కార్యదర్శి కందుల మల్లేశం ఓదెల సంతోష్ రమేష్ మామిడి చెట్టు తిరుపతి శ్రీనివాస్ గంగాధర్ శ్రీనివాస్ నరేష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## పారమిత స్కూల్‌లో లిటిల్ జీనియస్ ముస్కాన్ వార్షికోత్సవం

**-చిన్నారుల చిరునవ్వులతో సందడి చేసిన సాంస్కృతిక వేడుకలు**



**కరీంనగర్, ఫిబ్రవరి 28(నినాదం):**
స్థానిక మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ‘ముస్కాన్’ పేరుతో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. పారమిత, ఎక్స్‌ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.చిన్నారుల హృదయాల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం నింపి వారి భవిష్యత్తుకు సుస్థిరమైన మార్గం వేయాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించారు. “మనం చిరునవ్వుల చిన్న రాయబారులం మా నవ్వులతో ప్రపంచాన్ని సంతోషపరచగలం” అనే సందేశంతో విద్యార్థులు తెలుగు, తమిళం, హిందీ, పంజాబీ భాషల పాటలకు నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వారి ఉత్సాహం, ఆత్మ స్థైర్యం అందరినీ మంత్రముగ్ధులను చేసింది.ముఖ్య అతిథి డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ, నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మనుషులు ఎదుర్కొనే ఒత్తిడికి మధ్య అసలైన ఆనందం చిన్నారుల చిరునవ్వుల్లోనే దొరుకు తుందని అన్నారు. పిల్లల నవ్వులు వికసించే ఇల్లు, సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. భయరహితమైన, ఒత్తిడి లేని బాల్యాన్ని అందించడం తల్లిదండ్రుల ముఖ్య బాధ్యత అని సూచించారు. కార్యక్రమ విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, శర్మిష్ట, గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి




**చేవెళ్ల ఫిబ్రవరి 28 (నినాదం):-**
ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శనివారం చేవెళ్ల నియోజకవర్గం, మొయినాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో సిపిఐ పార్టీ ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లాలో అనేక చోట్ల భూ పోరాటాలు నిర్వహిస్తూ పేదలకు గుడిసెలు వేసి పోరాడుతున్న ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ధనవంతులు గురు స్వాములు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కేసులు పెట్టని ఈ ప్రభుత్వం పేదలు జానెడు జాగ కోసం ఇంటి స్థలం కోసం గుడిసెలు వేసుకుంటే కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి శ్రీను జలీల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలి



**వికారాబాద్, ఫిబ్రవరి 28(నినాదం ):** సమాజంలో ప్రతి ఒక్కరు సేవా గుణం కలిగి ఉండాలని వికారాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం అనన్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ వికారాబాద్ ఆధ్వర్యంలో 16వ వార్డు లోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసిన వికారాబాద్ లయన్స్ క్లబ్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. అవసరమైన వారందరూ ఈ వైద్య శిభిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పేదలకు సేవ చేయాలంటే డబ్బులు ఒక్కటే కాదని ముందుగా మంచి మనసు కలిగి ఉండాలని అన్నారు. పేదలకు సేవ చేయాలనే తపన వారసత్వంగా తన తండ్రి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను చూసి చిన్న వయసులోనే రాజకీయాల్లోకి రావడం జరిగిందని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో 24 సంవత్సరాలకే మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యానని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో శక్తి మేరకు పేదలకు సేవ చేస్తానని హామీ ఇ చ్చారు. ముఖ్యంగా బాలికలు, మహిళల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలకు ప్రాముఖ్యత ఇస్తానని అన్నారు. సామాజిక సమస్యలు ఏమైనా ఉంటే దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈసందర్భంగా పదవ తరగతి బాలికలకు ఎగ్జామ్ ప్యాడ్లు, జామెట్రీ బాక్స్, పెన్నులతో పాటుగా పాఠశాలకు స్పోర్ట్స్ కిట్ ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. విద్యాధికారి రేణుకాదేవి, వార్డు కౌన్సిలర్ కడియాల వేణుగోపాల్, లయన్స్ క్లబ్ రాష్ట్ర చైర్మన్ శ్రీనిసుందర్రావు, జిల్లా చైర్మన్ లవకుమార్, వికారాబాద్ అధ్యక్షుడు సాదు సంత్యానంద్, వైద్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే ఇంటింటి సౌభాగ్యం

**-ఎమ్మెల్యే కాలె యాదయ్య**



**చేవెళ్ల ఫిబ్రవరి 28 (నినాదం):-** ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రజల ఇంటింట సౌభాగ్యాన్ని అందిస్తుందని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి 3,11 వార్డులలో సాయిబాబా థియేటర్, బివిఆర్ గార్డెన్ వెనకాల నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి శనివారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ తో కలిసి, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు మెచ్చి, ఆశీర్వదించిన ప్రజా ప్రభుత్వంలోనే ప్రజలందరూ సంతోషంగా ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాటను అమలుచేస్తూ ముందుకు వెళు తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇంటి యజమానురాలు వనితకు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ చీరను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ యోగేష్, కౌన్సిలర్ లు దండు రాజేశ్వర్, గణేష్, గిరిజ చంద్రశేఖర్, లలిత మోహన్ రెడ్డి, భానురు కృష్ణ, ఉషా కిరణ్ విజయ్ కుమార్, ప్రశాంత్, అఖిల యాదవ రెడ్డి, ఫైముదా బేగం సమీ, మాజీ కౌన్సిలర్లు, మండల, మున్సిపల్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ఆఫీసర్లు ఉన్నారు.

## అభ్యాస్ స్కూల్‌లో సైన్స్ దినోత్సవం

**-ఎంఈఓ సత్యనారాయణ**



చెన్నూరు ఫిబ్రవరి 28(నినాదం):: చెన్నూరులో ఘనంగా ప్రారంభమైన ‘అభ్యాస్ ఉత్సవ్‘ సైన్స్ ఫెయిర్ నూతన ఆవిష్కరణలు మరియు శాస్త్రీయ జిజ్ఞాసను చాటుతూ, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా చెన్నూరు పట్టణంలోని అభ్యాస్ స్కూల్ ‘అభ్యాస్ ఉత్సవాలను ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సైన్స్ నమూనాలు మరియు ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి ముఖ్య అతిథిగా విచ్చేసిన చెన్నూరు మండల విద్యాశాఖాధికారి (ఎం ఈ ఓ) సత్యనారాయణ చారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ స్టాళ్లను ఆయన సందర్శించారు. విద్యార్థుల సృజనాత్మకతను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభినందిస్తూ ఆయన ప్రశంసలు కురిపించారు సత్యనారాయణ చారి మాట్లాడుతూ, పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్రను నొక్కి చెప్పారు. పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని ఆయన కోరారు ఉమ్మడి బాధ్యత: పిల్లల భవిష్యత్తు అనేది ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఉమ్మడి బాధ్యత అని గుర్తించాలి పిల్లల ఆసక్తులను గమనించి, వారి స్థాయికి తగ్గి వారితో మమేకమవుతూ వారిని ప్రోత్సహించాలి. పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ సుందర్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

### బాసర ఘాటు వద్ద త్రుటిలో తప్పిన ప్రమాదం

**నిర్మల్ ప్రతినిధి,(బాసర) ఫిబ్రవరి28.( నినాదం):** శనివారం రోజు బాసర లోని మొదటి ఘాట్, గోదావరి నది వద్ద తృటిలో ఓ పెను ప్రమాదం తప్పింది.నిజామాబాద్ జిల్లా చిన్నాపూర్ తాండ గ్రామానికి చెందిన అరుణాదేవి (32) గోదావరిలో స్నానం చేస్తుండగా అకస్మాత్తుగా లోతు నీటిలోకి జారిపడి మునిగిపోతుండగా యాత్రికులు గమనించారు.అక్కడ ఉన్న భక్తులు సహాయం కోసం కేకలు వేయడంతో వెంటనే అప్రమత్తమైన బాసర పోలీసులు, ఆలయ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని తక్షణ సహాయక చర్యలు ప్రారంభించారు. పరిస్థితి తీవ్రమవుతుండటంతో వెంటనే చీరలు, తాళ్లు విసిరి ఆమెను పట్టుకుని సమన్వయంతో బయటకు లాగి సురక్షితంగా రక్షించారు.బాసర పోలీసుల సమయస్ఫూర్తి, ధైర్యసాహసాలతో అరుణాదేవి ప్రాణాపాయం నుంచి బయటపడింది.ఈ ఘటనతో అక్కడి యాత్రికుల్లో కాసేపు ఆందోళన నెలకొన్నప్పటికీ, బాసర పోలీసుల వేగవంతమైన చర్యలతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## తప్పుడు పత్రాలతో భూమిని కాజేశారు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 28 (నినాదం);** తప్పుడు ధ్రువపత్రాలతో తమ భూమిని కాజేశారని ఓ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. శనివారం భీమదేవరపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట తన గోడు వెల్లబోసుకుంది. భూ బాధితురాలు కుక్కమూడి రాజేశ్వరి కూతురు స్నేహలత తెలిపిన వివరాల మేరకు.. భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామ శివారులో 340/10 సర్వే నంబర్ లో రాజేశ్వరి భర్త బాలయ్య పేరుపై మూడు ఎకరాల అసైన్డ్ భూమి కలదు. బాలయ్య 2015లో మరణించడంతో అతని పేరుతో ఉన్న భూమి భార్య రాజేశ్వరి వారసత్వంగా సంక్రమించింది. ఆమెకు తెలంగాణ ప్రభుత్వం అందించిన డిజిటల్ పాసుపుస్తకం సైతం రెవెన్యూ శాఖ జారీచేసింది. కాగా దానిని 2019లో గ్రామానికి చెందిన మరొకరికి తప్పుడు ధృవపత్రాలతో అధికారులు ఇతరులకు రీ అసైన్ చేశారని బాధితురాలు ఆరోపించారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, తమ భూమిని వేరే వారి పేరుకు ఎలా మార్పిడి చేశారని వాపోయారు. పి ఓ టి చట్టం ప్రకారం సాదా బైనామాలో పంచనామా చేసి ఇతరులకు రీ అసైన్మెంట్ చేశారని, దీనికి సంబంధించిన వివరాలను ఆర్టిఐ ద్వారా తెలుసుకున్నట్లు బాధితురాలు వెల్లడించారు. డిజిటల్ పాస్ బుక్ వచ్చిన తర్వాత ఇతరులకు తమ భూమిని ఎలా పట్టా చేస్తారని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అధికారుల తప్పిదమే అని మండిపడ్డారు. తమ భూమిని తమకే కేటాయించాలని బాధితురాలు స్నేహలత డిమాండ్ చేశారు. 2020 నుంచి కలెక్టరేట్, మండల రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగిన తమకు న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.


## వంగర గురుకులంలో జాతీయ సైన్స్ డే వేడుకలు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 28 (నినాదం);** టీజీఆర్ఎస్ జూనియర్ కళాశాల, వంగరలో శుక్రవారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, అలాగే హనుమకొండ జిల్లా జన విజ్ఞాన వేదిక డైరెక్టర్ భిక్షపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో సైన్స్ ఫెయిర్‌ను ఏర్పాటు చేయగా, విద్యార్థులు వివిధ శాస్త్రీయ ప్రదర్శనలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కొత్త ఆవిష్కరణలు, ప్రయోగ నమూనాలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. శాస్త్ర విజ్ఞానం ద్వారా సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్య అతిథులు పేర్కొని, విద్యార్థులను మరింత పరిశోధన దిశగా ప్రోత్సహించారు. సైన్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం విజయవంతంగా సాగడంలో అధ్యాపకులు, విద్యార్థుల సహకారం విశేషంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### "రోబో"ను మించిన సైన్స్ పరికరాలను రూపొందించిన విద్యార్థులు





**జమ్మికుంట ఫిబ్రవరి 28 (నినాదం):** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో శనివారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు అధ్యక్షతన సివి రామన్ చిత్ర పటానికి పూలమాల అలంకరించి క్రొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి జమ్మికుంట మండల ఇన్చార్జి విద్యాశాఖ అధికారిని మంథని హేమలత మేడం ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులు తయారు చేసినటువంటి ఎగ్జిబిట్లను పరిశీలించి పిల్లల ప్రతిభా సామర్థ్యాలను కొనియాడారు. ఆధునిక కంప్యూటర్ యుగంలో సైన్స్ ప్రాముఖ్యతను గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. గాలి స్థలాన్ని ఆక్రమిస్తుంది, నీటి పీడనం ఎత్తు పై ఆధారపడి ఉంటుంది, రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు హెచ్చరికలు, డ్రైవర్ లెస్ కారు వినియోగం, రైల్వే ప్రమాదాల నివారణకు ముందస్తు హెచ్చరికలు, వాటర్ ఫౌంటెన్, చర్య ప్రతి చర్య, ఆటోమేటిక్ డోర్ ఓపెన్, వాతావరణ హెచ్చరికలు, గుండె పనితీరు, మాన వుని జీర్ణవ్యవస్థ, అయస్కాంతత్వం ప్రాముఖ్యత తదితర సైన్స్ ప్రాజెక్టులను పరిశీ లించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఎం. సంతోష్ కుమార్, వి. స్రవంతి, ఎం. స్వామి వి.పద్మ, జి. శైలజ తదితరులతో పాటుగా ఉపాధ్యాయులు కె. రవీందర్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, యేసుమణి, కె. లక్ష్మి, ఎం. సమ్మయ్య, యన్. ప్రభాకర్, కె. సంపత్, రాజయ్య పాల్గొని విజయవంతం చేశారు.

# పిచ్చికుక్క స్వైరవిహారం..!

**8 మందిపై దాడి చేయటంతో తీవ్ర గాయాలు జనం పైకి దూసుకరావటంతో. భయంతో పరుగులు**

**బాధితులను పరామర్శించిన డీపీవో, డీయం అండ్ హెచ్ వో**

**వెంటబడి హతమార్చిన స్థానిక యువత**





**పాలేరు ఫిబ్రవరి 28( నినాదం):** ఓ పిచ్చి కుక్క శనివారం సైర్వ విహారం చేసి.8 మందిని గాయపరిచింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ముజ్జుగూడెం లో శనివారం పిచ్చి కుక్క సైర్వ విహారం చేయటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామంలో రహదారి వెంట ఉన్న బీ.వెంకటేశ్వర్లు (65), అక్బర్ (16), బుర్రయ్య (65), ఆక్షయకుమార్ (19), జాహిద్ (9), ఎస్.కె.రెహాన్(12), వీరయ్య (70) లపై దాడి చేసి విచక్షణారహితంగా గాయపరిచింది. రోడ్ల వెంట వెళ్లే వారి పై పిచ్చి కుక్క దాడి చేసేందుకు రాగ ప్రజలు పరుగులు తీశారు. గ్రామస్తులు వెంటపడటంతో ఆచార్లగూడెం వైపు కుక్క పరుగులు తీసింది. అదే సమయంలో ఆచార్లగూడెం కు చెందిన యాదయ్య (45) వాకింగ్ కు వస్తుండటంతో వెంటపడి తీవ్రంగా గాయపరిచింది. స్థానిక యువత పిచ్చి కుక్క వెంట పడి హతమార్చటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. బాధితులను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. కాగా వీరయ్య అనే వ్యక్తి కి తీవ్ర గాయాలు కావటంతో ప్రథమ చికిత్స చేయించి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనుదీఫ్ దురిశెట్టి జిల్లా అధికారులను అప్రమతం చేశారు. వెంటనే జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి బాధితులను పరామర్శించారు. వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ఇంజక్షన్లు, మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం ముజ్జుగూడెం గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. కుక్కల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధి కుక్కలను పట్టించి సుదూర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు అప్రమతంగా ఉండాలని ఆదేశించారు. పంచాయతీ సర్పంచ్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య. వైద్యాధికారి డాక్టర్.మంగళ, ఆయా పంచాయతీ సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, కొలికపొంగు ఉప్పలమ్మ, బొడ్డు వసంత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు ఉపసంహరించాలి

### • విద్యా కమిషన్‌పై రొట్టె శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం



**ధర్మపురి , ఫిబ్రవరి 28(నినాదం):** తెలంగాణ ప్రభుత్వానికి సమర్పించిన 'ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ--2026' నివేదికలో ఉపాధ్యాయుల వేతనాలు అధికంగా ఉన్నాయని పేర్కొనడం తీవ్ర శోచనీయం అని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు రొట్టె శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా కమిషన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ "ఉపాధ్యాయుల ఆత్మాభిమానాన్ని, వృత్తి గౌరవాన్ని కించపరిచేలా ఉన్న ఈ వ్యాఖ్యలు మానసిక వేదనకు గురిచేస్తున్నాయి. విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన కమిషన్ ఇలాంటి అభిప్రాయాలు వ్యక్తం చేయడం ఆశ్చర్యకరం" అని శ్రీనివాస్ పేర్కొన్నారు.

**'పాఠశాల పనిగంటలతో ఉపాధ్యాయ వృత్తిని కొలవలేం..**

ఉపాధ్యాయులు కేవలం తరగతి గదుల్లో బోధించే గంటలకే పరిమితులు కాదని, నిరంతరం మానసికంగా శ్రమించే శ్రమజీవులని ఆయన స్పష్టం చేశారు. పాఠ్య ప్రణాళిక తయారీ, మూల్యాంకనాలు, పరిపాలనా పనులు, శిక్షణా కార్యక్రమాలు ఇలా అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేశారు. "భారతదేశంలోని పలు రాష్ట్రాల్లోనే కాక కొన్ని దేశాల్లో కూడా తెలంగాణ ఉపాధ్యాయుల కంటే ఎక్కువ వేతనాలు అందుతున్నాయి. అలాంటప్పుడు తెలంగాణ ఉపాధ్యాయుల వేతనాలపై ప్రతికూల వ్యాఖ్యలు చేయడం సమంజసం కాద"ని ప్రశ్నించారు.

**కమిషన్‌వి పరిధి దాటిన వ్యాఖ్యలేనా?**

విద్యా వ్యవస్థపై సమగ్ర అధ్యయనం చేసి పాఠశాలల పరిస్థితులు, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల మెరుగుదల వంటి అంశాలపై సూచనలు ఇవ్వాలని ఆశించామని, అయితే ఉపాధ్యాయుల జీతభత్యాలు, నియామక అర్హతలు, పదోన్నతులపై ప్రతికూల వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. వేతనాల పెంపుదల అంశం శాస్త్రీయ పద్ధతిలో పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) పరిధిలోకి వస్తుందని గుర్తు చేశారు. "మూడేళ్లుగా పీఆర్సీ, నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. బిల్లులు సకాలంలో చెల్లించక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలో వేతనాలు అధికమని వ్యాఖ్యానించడం ఉపాధ్యాయ లోకాన్ని విస్మయానికి గురిచేస్తోంది" అని అన్నారు.

**'సమాజంలో తప్పుడు సంకేతాలు'**

ఈ నివేదిక కారణంగా సమాజంలో ఉపాధ్యాయులపై తప్పుడు అభిప్రాయాలు ఏర్పడే ప్రమాదం ఉందని శ్రీనివాస్ హెచ్చరించారు. ఉపాధ్యాయులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యారంగం పరిపుష్టిగా ఉంటుందని, వారి మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు బోధనపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు.

**ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి**

ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడే విధంగా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కమిషన్ చేసిన వ్యాఖ్యలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. "విద్యారంగంలో పెట్టుబడిదారీ విధానాలను అమలు చేయాలనుకుంటున్నారా? లేక పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారా? అన్న సందేహాలు కలుగుతున్నాయి" అని ఆయన వాపోయారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగ ప్రముఖులు, విద్యా పరిరక్షకులు ఈ అంశంపై స్పందించాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. విద్యారంగం పరిరక్షణకు ఉపాధ్యాయుల గౌరవం ప్రథమ కర్తవ్యం అనే నినాదంతో ఉపాధ్యాయ సంఘం పోరాటానికి సిద్ధమవుతోందని ఆయన స్పష్టం చేశారు.

## రేకుర్తి కోట పబ్లిక్ స్కూల్‌లో వైభవంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**కరీంనగర్, ఫిబ్రవరి 28(నినాదం ):** కరీంనగర్ నగరంలోని రేకుర్తి ప్రాంతంలో ఉన్న కోట పబ్లిక్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వైజ్ఞానికోత్సవ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన శాస్త్ర ప్రదర్శనలో విద్యార్థులు స్వయంగా రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, ప్రత్యక్ష ప్రయోగాలు, వినూత్న ఆవిష్కరణలు ప్రదర్శించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవ శాస్త్రం, పర్యావరణ శాస్త్ర విభాగాలకు సంబంధించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నీటి శుద్ధి విధానాలు, సౌరశక్తి వినియోగం, విద్యుత్ వలయాల నమూనాలు, అగ్నిపర్వత విస్ఫోటనం రూపకల్పన, ప్రాథమిక యాంత్రిక నమూనాలు సందర్శకుల ప్రశంసలు అందుకున్నాయి. చిన్నారులు సులభ ప్రయోగాల ద్వారా శాస్త్ర సూత్రాలను స్పష్టంగా వివరిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించారు.కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. శాస్త్ర విజ్ఞానం దేశాభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు ప్రయోగాత్మక అభ్యాసానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. చిన్న వయసులోనే పరిశోధనా దృక్పథం పెంపొందిస్తే భవిష్యత్తులో ఉన్నత శాస్త్రవేత్తలుగా ఎదగవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థుల్లో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. శాస్త్రవేత్తల వేషధారణలో విద్యార్థుల ప్రసంగాలు, శాస్త్రీయ ప్రశ్నోత్తర పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు, నమూనా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థుల కృషిని ప్రశంసించారు.మొత్తంగా ఈ వేడుక విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి, ఆలోచనా శక్తిని మరింత పెంచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## జంగమ్మ కుటుంబానికి ఆర్థికసాయం



**మునుగోడు, ఫిబ్రవరి 28 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, నాంపల్లి మండలం.పెద్దాపురం గ్రామంలో ఆడెపు జంగమ్మ చనిపోవడం జరిగింది. అట్టి విషయం తెలుసు కొని వారి కుటుంబానికి సర్పంచ్ పల్లె వెంకటేష్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నేతలు కర్నాటి విద్యాసాగర్ 50 కిలోలు, మాజీ ఎంపీటీసీ సప్పిడి శ్రీనివాస్ రెడ్డి 25 కిలోలు,జాన్ తండ మాజీ సర్పంచ్ సర్దార్ 25 కిలోలు చొప్పున మొత్తం ఒక క్వింటాళ్ల బియ్యాన్ని ఆర్థిక సహాయం గా వారి కుటుంబానికి అందజేసీ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. సర్పంచ్ పల్లె వెంకటేష్ మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ బక్క రాంబాబు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు అందుగుల దేవయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ మేకల వేణుగోపాల్ రెడ్డి, వార్డు నెంబర్ జల్లెళ్ల లింగయ్య, పార్టీ సీనియర్ నాయకులు నాంపల్లి ముత్యాలు, గునెమోని శ్రీశైలం,గుర్రాల దశరథ, ఎడ్ల కృష్ణయ్య,మేకల రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**కమలాపూర్ ఫిబ్రవరి 28 (నినాదం):** జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు వివిధ రకాల వర్కింగ్ నమూనాలను ప్రదర్శించారు. తొమ్మిదో తరగతి విద్యార్థి ఇనుగాల అభి చైతన్య ప్రదర్శించిన ఆటోమేటిక్ వాటర్ డిస్పెన్సర్, మినీ కూలర్, అందరినీ ఆకట్టుకుంది. దింతో పాటుగా మరో తొమ్మిదో తరగతి విద్యార్థి సిహెచ్ వరుణ్ ప్రదర్శించిన విత్తనాలు నాటే యంత్రం, సెండ్ షోయింగ్ మెషిన్, వాల్కనో ఏరప్షన్ , దుష్ప్రభావాలకు సంబంధించి సాయిశ్వర్ నమూనా ప్రదర్శన, ఏడవ తరగతి విద్యార్థి ఎస్ రితీష్ ఎటువంటి కాలుష్యం లేకుండా పునరుత్పాదక వనరుల నుండి విద్యుత్ తయారీకి సంబంధించిన ఎలక్ట్రిసిటీ ప్రొడ్యూస్ నమూనా,తొమ్మిదో తరగతి విద్యార్థి ఈ నిక్సన్ పాల్ ట్రీ కోకోనట్ షీల్, ఇండస్ట్రియల్ పొల్యూషన్ కు సంబంధించిన, ఇన్ డిస్క్రిమినేషన్ ఆఫ్ ఫెర్టిలైజర్స్ సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. వీటితోపాటుగా సైన్స్ డే కు సంబంధించిన రంగవల్లులు ఉపన్యాసాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠాశాల ప్రిన్సిపాల్ డా జి అనిత, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్ల కి ఉచిత కంటి వైద్య శిబిరం

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన హుస్నాబాద్ ఏసిపి సదానందం



**సిద్దిపేట హుస్నాబాద్ ఫిబ్రవరి 28(నినాదం):** రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా మరియు డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణ కోసం శనివారం నాడు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హుస్నాబాద్ ఏసీపీ ఎస్. సదానందం గారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా లారీలు, డీసీఎంలు , ఆటోలు మరియు స్కూల్ బస్సుల డ్రైవర్లకు ఈ శిబిరంలో ప్రాధాన్యతనిచ్చారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణించే డ్రైవర్లకు చూపు మందగించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ఈ ప్రత్యేక తనిఖీలను ఏర్పాటు చేసినట్లు ఏసిపి తెలిపారు.ఈ శిబిరంలో ఎస్. సదానందం ఏసీపీ, హుస్నాబాద్, శ్రీను సీ ఐ హుస్నాబాద్ , లక్ష్మారెడ్డి ఎస్ఐ హుస్నాబాద్, పోలీస్ సిబ్బంది మరియు వైద్య బృందం అధికారులు పాల్గొని డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ సదానందం మాట్లాడుతూ, "డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కంటి చూపును నిర్లక్ష్యం చేయకూడదు. రోడ్డు భద్రత అనేది డ్రైవర్ యొక్క ఏకాగ్రత మరియు స్పష్టమైన చూపుపై ఆధారపడి ఉంటుంది," అని పేర్కొన్నారు. శిబిరానికి విచ్చేసిన డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.

